రాగం : తాళం : గానం :
రచన : డా॥ సి. నారాయణరెడ్డి సంగీతం : కె. రామాచారి

# 74. అమ్మంటే

ప ॥ అమ్మంటే ఎవరో తెలుసా
ఆ జన్మంటే ఏమో తెలుసా
నేలమీద ఉదయించిన దేవతరా అమ్మ
కన్నీళ్ళు చనుబాలు కలబోస్తే ఆ జన్మ ॥ అమ్మంటే ॥

చ ॥1 మట్టిగొంతు తడపాలని మబ్బు కరిగిపోతుంది
హారతి ఇవ్వాలని కర్పూరం సెగలౌతుంది
తన సుఖాన్ని విడనాడి తరుణి తల్లి ఔతుంది
సంతానం కోసం బ్రతుకంత ధారపోస్తుంది ॥ అమ్మంటే ॥

చ ॥2 బిడ్డకంట నీరొస్తే అమ్మ గుండె తెగుతుంది
బిడ్డ ఎగిరి గంతేస్తే అమ్మ ఎగసిపోతుంది
అమ్మతనం తనకుందని అవని పొంగిపోతుంది
అమ్మను కాలేదే అని ఆకాశం కుములుతుంది ॥ అమ్మంటే ॥